

తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి 2


# జర్నలిస్ట్ వార్త

TELTEL/2023/87607

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్ Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 312 శనివారం 14 డిసెంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# జైలు బెయిలు



## అల్లు అర్జున్ అరెస్టు పై హైడ్రామా

- ఉదయాన్నే అరెస్ట్ 2 గంటలపాటువిచారణ
- తరువాత నాంపల్లి కోర్టుకు 14 రోజుల రిమాండ్
- మరోవైపు హైకోర్టులో క్వాష్ పిటిషన్
- సుదీర్ఘ వాదనలు.. ఉత్కంఠ కేసులోనిసెక్షన్లపై అభ్యంతరం
- నటుడైతే సినిమాచూడకూడదా?
- తొక్కిసలాటకు ఆయనొక్కడేబాధ్యుడా?
- మహిళ మృతి బాధాకరమే అరెస్టు తీరు అభ్యంతరకరం
- హైకోర్టు కీలకవ్యాఖ్యలు
- 4 వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు
- ఆన్లైన్లో రాత్రి10.30 గం.లకు అప్లోడ్ అయిన తీర్పు కాపీ

హైదరాబాద్ డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో 14 రోజుల రిమాండ్ విధించింది. తనపై పెట్టిన ఎఫ్ఐఆర్ ను కొట్టివేయాలని కోరుతూ అల్లు అర్జున్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ పై ప్రస్తుతం హైకోర్టులో విచారణ జరుగుతోందని... హైకోర్టు నిర్ణయం వెలువడేంత వరకు వేచి చూడాలని కోర్టును బన్నీ తరపు లాయర్లు కోరారు. వారి విన్నపాన్ని తిరస్కరించిన కోర్టు... బన్నీకి రిమాండ్ విధించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ కు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ అల్లు అర్జున్ వేసిన పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఆ కేసులను కొట్టి వేసేందుకు నిరాకరించింది. అయితే తమ క్లయింట్ కు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అర్జున్ న్యాయవాదులు కోరారు.. దీనిపై స్పందించిన హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ను మంజూరు చేసింది..అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట దక్కింది. నాలుగు వారాల వెసులు బాటుతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. మిగతాది 2లో...

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి



- పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి
- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- నిర్మలా సీతారామన్ ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

2లో.

# పాలకుల అభద్రతకు ఇది పరాకాష్ట

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

చట్టం అల్లు అర్జున్‌తో పాటు రేవంత్ విషయంలోనూ సమానంగా ఉండాలి

: హరీష్ రావు



2లో.

# అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం..

- తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని నిరూపితమైంది
- అల్లు అర్జున్ అరెస్ట్‌పై కిషన్ రెడ్డి వ్యాఖ్య
- అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం.. అసమంజసమన్న కిషన్ రెడ్డి
- శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలన్న కిషన్ రెడ్డి
- వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్న కేంద్రమంత్రి



2లో.

## రేపు సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేయనున్న సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ :డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులను స్వయంగా అంచనా వేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సంక్షేమ హాస్టళ్లను తనిఖీ చేపట్టనున్నారు. సీఎంతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను శనివారం వ్యక్తిగతంగా సందర్శించి అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేసి పరిస్థితులను అంచనా వేయనున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకుల హాస్టళ్లలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200శాతం పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది.దీంతో పాటు రాష్ట్రంలోని పాఠశాలల్లో రూ. 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది. హాస్టల్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ కూడా ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించడంతోపాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో శనివారం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో పర్యటించి పరిస్థితులను స్వయంగా సమీక్షించనుంది.

# రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు

రైతులకు ఆర్బీఐ శుభవార్త

రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షల పరిమితిని పెంపు

ఉత్తర్వులు జారీచేసిన ఆర్బీఐ



న్యూఢిల్లీ,డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):

రైతులకు ఆర్బీఐ శుభవార్త తెలిపింది. వ్యవసాయ అవసరాలకు, పంటల సాగుకు ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు ఇవ్వాల్సిన గరిష్ఠ రుణ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ1.60 లక్షల నుంచి రూ.2లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. వచ్చే నెల ఒకటిలోగా ఈ ఆదేశాలను ఎట్టిపరిస్థితుల్లోనూ అమల్లోకి తీసుకురావాలని ఆదేశించింది. రుణ పరిమితి పెంచినట్లు రైతులందరికీ తెలిసేలా అన్ని మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపింది.వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టేవారికి కూడా ఈ పెంపుదల వర్తిస్తుందని పేర్కొంది. పంటల సాగుకు రైతులు పెడుతున్న వ్యయం, ద్రవ్యోల్బణం పెరుగుదలను పరిశీలిస్తూ ఆర్బీఐ ఈ పరిమితిని పెంచుతూ వస్తోంది. మిగతా 2లో..

# ప్రాణాలు పోయినా కేసు పెట్టొద్దా?



2లో.

సంధ్య థియేటర్‌కు

అల్లు అర్జున్ వెళ్లడం వల్లే తొక్కిసలాట

వాహనం పైకెక్కి అభివాదం చేయడం

వల్లనే తోపులాట

ఈ ఘటనలో జరిగిన మహిళ

మరణానికి ఎవరు బాధ్యులు?

అల్లు అర్జున్ మామ

చిరంజీవి కాంగ్రెస్ నేత ఆయనకు పిల్లనిచ్చిన

చంద్రశేఖర్ రెడ్డి నాకు బంధువు చట్టం

తన పనితను చేసుకుపోతుంది సినిమా కోసం

పైసలు పెట్టారు.. సంపాదించారు వాళ్లు దేశం

కోసంఏమైనా చేశారా?

ఓ ఇంటర్వూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

**కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం**



హైదరాబాద్,డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు మిగతా 2లో..

జర్నలిస్ట్ వార్త
అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

న్యూఢిల్లీ,డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో



ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ %-% కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# పాలకుల అభద్రతకు ఇది పరాకాష్ట: కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):
%జాతీయ అవార్డు గెలుచుకున్న స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ పాలకుల అభద్రతకు పరాకాష్ఠ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. హీరో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడాన్ని కెటిఆర్ ఎక్స్ వేదికగా ఖండించారు. తొక్కిసలాట బాధితుల పట్ల తనకు పూర్తిగా సానుభూతి ఉందని% కానీ ఆ ఘటనలో వాస్తవంగా విఫలమయింది ఎవరు..? అని ప్రశ్నించారు. అల్లు అర్జున్‌కు నేరుగా ఎలాంటి సంబంధం లేని కేసులో%ఔ% ఆయనను ఒక సాధారణ నేరస్తుడిగా చూడటం సరికాదని అన్నారు. సంబంధం లేని అంశంలో అల్లు అర్జున్ అరెస్ట్ చేయడం న్యాయమైతే ..హైడ్రా పేరుతో పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి మరణానికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైన కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.చట్టం అల్లు అర్జున్‌తో పాటు రేవంత్ విషయంలోనూ సమానంగా ఉండాలి : హరీష్ రావు

జాతీయ ఉత్తమ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఖండించారు. ఈ మేరకు హరీష్ రావు ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు..?.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా సినిమా ప్రదర్శించింది ఎవరు..? అని నిలదీశారు. సినిమా కోసం వెళ్లి తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, కానీ దీనికి అసలు కారకులు రాష్ట్ర పాలకులేనని ఆరోపించారు. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సిఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్‌ని ఎందుకు అరెస్టులు చేయరు..? అని ప్రశ్నించారు.
రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయరు..? అని అడిగారు. అరెస్ట్ చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలని అన్నారు. ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్ట్ చేయాలి..? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు%ఔ% దీనికి ఎవరిని అరెస్ట్ చేయాలి..? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు%ఔ% దీనికి ఎవరిని అరెస్ట్ చేయాలి..? అని ప్రశ్నించారు. చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలలి.. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదని అని హరీష్ రావు ట్వీట్ చేశారు.

# అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం..

(మొదటి పేజీ తరువాయి)
తెలంగాణ రాష్ట్రంలో సినీ తారలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా మరోసారి నిరూపితమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని, అసమంజసమైనదని విమర్శించారు.సంధ్య థియేటర్ ప్రీమియర్ షోకు సంబంధించి నిర్వాహకులు ముందుగానే అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని, కాబట్టి ఈ అరెస్ట్ ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందన్నారు. శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలని, కానీ దానిని పక్కన పెట్టి ఒకరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు.అల్లు అర్జున్ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని సినీ నటులను టార్గెట్ చేస్తున్నారనడానికి ఈ అరెస్ట్ నిదర్శనమన్నారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈ మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా, 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, హైకోర్టులో అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ వచ్చింది. ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించిన తర్వాత బెయిల్ వచ్చింది.

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

# జైలు బెయిలు

(మొదటి పేజీ తరువాయి) ఈ కేసులో పెట్టిన సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవని హైకోర్టు తెలిపింది. యాక్టర్ అయినంత మాత్రాన సామాన్య పౌరుడికి వర్తించే మినహాయింపులను నిరాకరించలేమని పేర్కొంది. అల్లు అర్జున్‌కు కూడా జీవించే హక్కు ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. కేవలం నటుడు కాబట్టే 105 (%దీ%), 118 సెక్షన్ల కింద నేరాలను అల్లు అర్జున్‌కు ఆపాదించాలా? అని హైకోర్టు స్పందించింది. రేవతి కుటుంబంపై సానుభూతి ఉందని తెలిపింది. అంత మాత్రాన నేరాన్ని ఒక్కరిపైనే రుద్దలేం అని పేర్కొంది. ఇప్పటికే చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అల్లు అర్జున్ నుంచి రూ.50 వేలు వ్యక్తిగత బాండ్ తీసుకుని తక్షణం విడుదల చేయాలని ఆ జైలు సూపరింటెండెంట్ ను హైకోర్టు ఆదేశించింది.

# జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

## నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ ప్రకటన




న్యూఢిల్లీ,డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):
దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. వచ్చే ఏడాది జూన్ 15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు హాజరుకావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడుతున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష నేడు జరగనుంది. ఇప్పటికే ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి సీబీఎస్ఈ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌సైట్‌లో అడ్మిట్‌కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీట్ పరీక్షను ఓఎమ్మార్ ఆధారితంగా నిర్వహించనున్నారు. కాగా సీటెట్ పరీక్ష ప్రతి యేట రెండుసార్లు జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. రెండో పేపర్? ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్?స్కోర్‌ఖు లైఫ్?లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలకు తప్పనిసరి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది మంది సీటెట్ పరీక్షకు హాజరవుతుంటారు.
......

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం

హైదరాబాద్,డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త): తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

# రైతులకిచ్చే రుణ పరిమితి పెంపు

(మొదటి పేజీ తరువాయి)
2004లో ఈ రుణం పరిమితి కేవలం రూ.10వేలే ఉంది. 20ఏళ్ల వ్యవధిలో రైతులకు పంట సాగు ఖర్చులు 20 రెట్లు పెరిగినట్లు అర్థమవుతుందని సీనియర్ బ్యాంకు ఉన్నాతాధికారి ఒకరు ఈటీవీ భారత్‌కు తెలిపారు.సాధారణంగా భూ యజమానులు పంట సాగుచేసినా సాగుచేయకున్నా బ్యాంకుల నుంచి పంటరుణం తీసుకుంటున్నారన్నారు. ఇందుకు ఎలాంటి పూచీకత్తును బ్యాంకులు తీసుకోవద్దని ఆర్బీఐ స్పష్టం చేసింది. అయినప్పటికీ కొన్ని బ్యాంకులు పాస్? పుస్తకాలను పూచీకత్తు కింద పెట్టుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే 30శాతానికి పైగా భూములను యజమానులు కౌలుకు ఇస్తున్నారు. కౌలుదారులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఉండవనే కారణంగా బ్యాంకులు వారికి పంటరుణాలు ఇవ్వడం లేదు. కౌలు రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పూచీకత్తు అడగకుండానే పంటల సాగుకు రుణం ఇవ్వాలని ఆర్బీఐ ఎప్పటికప్పుడు ఇలా ఆదేశాలిస్తున్న చాలా బ్యాంకులు ఈ విషయాన్ని అమలు చేయడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తాకట్టు లేకుండా కౌలు రైతులకు పంటరుణాలు అందక, ప్రైవేటు వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుని ఆర్థికభారంతో నలిగిపోతున్నారని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి ఈటీవీ భారత్‌తో అన్నారు. వారికి కూడా పూచీకత్తు లేకుండా పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకులను కోరినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మాదిరిగా ఎంతమందికి రుణాలు ఇచ్చారని కమిషన్‌కు వివరాలు అందజేయాలని బ్యాంకులను కోరినట్లు వివరించారు. భూమి ఉన్నా లేకున్నా వ్యవసాయ సంబంధ వ్యాపారం చేయాలి అనుకుంటే లేదా అగ్రి క్లినిక్ ఏర్పాటు చేయదలుచుకుంటే తాకట్టు లేకుండా రూ.5లక్షల వరకూ లోన్ ఇవ్వాలని 2004 మే 18న రిజర్వ్? బ్యాంకు ఆదేశాలిచ్చింది. అగ్రి క్లినిక్ అంటే పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలను రైతులకు ఇవ్వడమేకాకుండా వ్యవసాయనికి అవసరమైన అధునాతన సామగ్రిని విక్రయించడానికి నిరుద్యోగులు ఏర్పాటు చేసుకునే వ్యవసాయ సేవా సంస్థ. ఇలాంటి సేవా సంస్థలు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఎక్కువగా ఉన్నాయి. నిరుద్యోగులు అటు రైతులకు సేవలందిస్తూ ఇటు స్వయం ఉపాధి పొందుతున్నారు. తెలంగాణలో బ్యాంకులు పూచీకత్తు లేకుండా ఈ రుణాలను ఇవ్వకపోవడం వల్ల వీటిని ఏర్పాటు చేయడం నిరుద్యోగులకు సాధ్యపడటం లేదని అధికారులు తెలిపారు.

# ప్రాణాలు పోయినా కేసు పెట్టొద్దా?

**తను చేసుకుపోతుంది సినిమా కోసం పైసలు పెట్టారు..**
**సంపాదించారు వాళ్లు దేశం కోసం**
**ఏమైనా చేశారా?**
**ఓ ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):
సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు వెనుక ఎలాంటి కక్ష సాధింపు లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు, అల్లు అర్జున్ మామా చంద్రశేఖర్‌రెడ్డి తమ బంధువు మాత్రమే కాకుండా ఆయన తమ పార్టీ నాయకుడని సీఎం గుర్తు చేశారు. అల్లు అర్జున్ మామ చిరంజీవి కూడా కాంగ్రెస్ పార్టీ నాయకుడే అన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, బంధువు అయినంత మాత్రాన చట్టానికి అతీతులు కాదని సీఎం సమర్థించుకున్నారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని అల్లు అర్జున్ అరెస్టు పై శుక్రవారం ఉదయం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం స్పందించిన విషయం తెలిసిందే. సాయంత్రం అక్కడే జరిగిన ఆజ్ తక్ ఛానల్ కార్యక్రమంలో కూడా ఆయన మరోసారి స్పందించారు. పుష్ప సినిమా ప్రీవ్యూ నిర్వహించిన థియేటర్‌కు అల్లు అర్జున్ వెళ్లడం వల్లనే అక్కడ తొక్కిసలాట జరిగిందని, అతని వల్ల ఒక మహిళ చనిపోయిందని, ఆమె 9 ఏండ్ల కుమారుడు 14 రోజుల నుంచి ఆస్పత్రిలో కోమా లో చావు బతుకల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.



థియేటర్‌కు వచ్చి సినిమా చూసి వెళ్లి ఉంటే అల్లు అర్జున్‌ది తప్పేమి ఉండేది కాదని,అలా కాకుండా థియేటర్ బయట తన వాహనం పైకి ఎక్కి జనానికి అభివాదం చేయడం వల్లనే అక్కడ తోపులాటకు దారితీసిందని సీఎం పేర్కొన్నారు. అందుకు ఎవరు బాధ్యత వహిస్తారు? ఆయన సినిమా చూడాలనుకుంటే స్టూడియోలో స్పెషల్ షో వేసుకుని చూడొచ్చు. ఇంట్లో కూర్చొని కూడా చూడొచ్చు. అలా కాకుండా ప్రేక్షకులు, అభిమానులతో కలిసి చూడాలనుకుంటే, ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేదంటే, మేనేజ్‌మెంట్‌కు సమాచారం ఇస్తే, వాళ్లు ఏర్పాట్లు చూసుకుంటారు. అలా కాకుండా సడెన్‌గా వచ్చేస్తే, ఉన్న కొద్దిమంది సిబ్బందితో వాళ్లు ఎలా సిద్ధం కాగలరని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఘటనపై ఒకవేళ తాము కేసు పెట్టకపోయి ఉంటే, సినిమా యాక్టర్‌కు ఒక న్యాయం సామాన్యుడికి ఒక న్యాయమా? అని అడుగరా? సీఎం ప్రశ్నించారు. సినీ నటులను అరెస్టు చేయడం ఈ దేశంలో ఇదే తొలిసారి కాదని, గతంలో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ అరెస్టు కాలేదా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.
తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు వివాదంపై కూడా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. తాము ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం సగటు సామాన్యుడి తల్లి రూపంలో ఉందన్నారు. గతంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహం రాజులు, రాణుల పోలీకలతో ఉందన్నారు. తాము అలా కాకుండా సగటు వ్యక్తి తల్లి రూపంలో ఉందన్నారు. తాను ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, మా తల్లిని చూస్తే ఎలా ఉంటుందో ప్రస్తుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని చూస్తే అలాగే ఉందని సీఎం అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంలో చేయి, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుగా ఉందన్న విమర్శపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ, భారత మాత, గౌతమ బుద్ధుడు, శిరిడి సాయిబాబా ఫోటోలలో కూడా చేయి ఉంటుందని గుర్తు చేశారు. తమ తెలంగాణ తల్లి విగ్రహంలో చూపించే హస్తాన్ని తల్లి ఆశీర్వాదంగా భావించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి







వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త): పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 50వ, డివిజన్ సహకార్ నగర్ లో 25 లక్షల రూపాయల నిధులతో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి దేవాలయంలో గణనాథుని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కి ఇటీవల 187 కోట్ల నిధులు కేటాయించారని, ప్రాధాన్యత పరంగా కాలనీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఆఫ్సర్, కాలనీ వాసులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## - లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త): గత పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పులో ఊబీలో నెట్టి, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీసారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ భవన్లో హనుమకొండ మండలానికి చెందిన 106 మంది వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో లబ్ధిదారులకు 1,061, 2, 296 రూపాయల కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను 75 మందికి 2,99,9500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. అర్హులైన ప్రతి లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని, ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చాలా పథకాల్లో తమ రాజకీయ లబ్ది కొరకు అమలు చేశారాని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నామని అన్నారు. ఒకే రోజు దాదాపు 1కోటి 36 లక్షలపై చిలుకు చెక్కులను అందిచడంచాలా సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి

## - వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని







వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024 క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష నిర్వహించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో పాటు క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవ పాస్టర్లు, తహశీల్దార్, సంబంధిత అధికారులతో సమావేశమైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించు కోవాలన్నారు. క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ, కాజీపేట మండలాల వారీగా వేడుకల నిర్వహణకు 2 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం పాస్టర్స్ మత ప్రబోధకులతో కలిసి కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీఓలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అన్ని మండలాల తహశీల్దార్లు, క్రైస్తవ పాస్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్ర పటానికి పాలాభిషేకం





బోథ్ /డిసెంబర్ 013 (జర్నలిస్ట్ వార్త): బోథ్ మండలంలోని కంటేగాం, బాబేర తాండా గ్రామలకి ఆరు హైమాస్ లైట్లు మంజూరు చేసి గ్రామంలో లైట్లు ఏర్పాటు చేసినందుకుశుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి గ్రామస్తులు,మహిళలు కృతజ్ఞతలుతెలిపి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ అన్న యువ సైన్యం సభ్యులు గ్రామ మహిళలు తదితరులు ఉన్నారు.

# మైనింగ్, టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం

## - మైనింగ్ నివేధికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశం





వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైనింగ్, టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొని జిల్లాలోని వివిధ మండలాల తహశీల్దార్లు, జిల్లా పోలీసు అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో మైనింగ్, టాస్క్ ఫోర్స్ అధికారులు ఆర్డీవోలు, కమిషనర్ ఆఫ్ పోలీస్, మైన్స్ అండ్ జువాలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్, ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలతో కమిటీలుగా ఏర్పాటు చేసి, జిల్లాలో నిర్వహిస్తున్న మైనింగ్ అనుమతుల వివరాలు, పనిచేస్తున్న మైనింగ్, ముసివేయబడిన మైనింగ్ ల నివేదికలను తయారు చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధికారులతో సమీక్ష నిర్వహించి, శుక్రవారం రోజే సాయంత్రం వరకు నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల, విద్యాలయాల, సంక్షేమ వసతి గృహాల్లో నేడు జరగబోయే డైట్ చార్జీల పెంపు ప్రత్యేక కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించే ప్రత్యేక కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత మండల తహశీల్దార్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడి మైన్స్ రవి శంకర్, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జి డబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, సంబంధిత మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి




రాయపర్తి/డిసెంబర్0 13(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన నాయకులు బోగేల్లి సంపత్ రావు కుమారుడు శశిధర్ రావు – చరణ్య వివాహ వేడుక ఉప్పరపల్లి కల్యాణ లక్ష్మి గార్డెన్ లో జరగగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,వంగళ నర్సయ్య, అశ్రఫ్ పాషా, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించాలి.

## -తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ







TELANGANA MADIGA JOURNALISTS FORUM
STATE COMMITTEE
State Office : Vidyuthnagar, Dilsukhnagar, Hyderabad - 500036.
Boorugula Nagendar Madiga
Founder, President
9963008745

Honorary President
PALVAI BALAIAH
Honorary Advisors
VATTHULA RAGHUPATHI
JILAKARA KRISHNAKAR
SUNCHU LINGAIAH
PASTAM SAIDULU
General Secratary
TAKKALLAPALLI RAJENDER
Vice Presidents
KATEPAGA HUSSAIN
PANUGANTI SURENDER
MAILARAPU PREM KUMAR
Secretarys
ANKAGALLA KARUNAKAR
SUKKA ASHOK
PEDDINTI SRINIVAS
KADIYAM NAGAIAH
PULLA GILLA SRIDHAR
DUBBA NAGESH
Spoke Person
PENDYALA SUMAN
Publicity Secretary
MALLEPAKA KUMAR
Treasurer
KUMMARI MUKESH
Members
KAMBALA PALLY RAMULU
OGGU SOMAIAH
EMPELLI MUTHESH
ARPULA MAHESH
CHINTHA PRAVEEN
SUGURI SRINIVAS
BOTLA SADA NANDAM
ADIGAM MOHAN
KANUKU RAVI

Date : 13-12-2024
Hyderabad.

To,
The,
Honorable. Shri. Shamim Akhtar,
Former Judge, SC Classification Single Member Commission,
Telangana State, Writing with due respect to the divine face.

Sir.

Subject: As per the directions given by the Supreme Court on the issue of SC ABCD classification, regarding the classification of 59 castes in the SC list and giving them their share according to their population ratio and doing justice.

The demand for SC ABCD classification has been in the Telugu states for the last 30 years. The conditions of the most backward poor castes among the SCs are deplorable. In this context, the fruits to be received by the Constitution, namely, 59 castes, are not getting proper reservations in the fields of education, employment and politics, have been fought for the last 30 years. Even before independence, during the Nizam era, under the leadership of the great Bhagya Reddy Varma, injustice was done to the Madiga and sub-caste people in the SC list. We appeal to you on behalf of our organization that not only based on the direction given by the Supreme Court, but also based on the 2011 census conducted by the Telangana State Government with its discretion, the Comprehensive Family Survey conducted by the first government after the formation of Telangana State in 2014, and the census conducted by the current Congress government in November 2024, they can increase the quota and do justice by classifying SC ABCD according to the population ratio.

Your Sincerely

Burgula Nagender Madiga
State President
9963008745

Thakkalappelli Rajender Madiga
State General Secretary
8096116600

INWARD
13 Dec 2024
BRK Bhavan, TG, Hyderabad

హైదరాబాద్ /డిసెంబర్ 013 (జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వం ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు అందించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థపాక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని బూర్గుల రామకృష్ణ రావు భవన్ లో మాజీ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ శమీమ్ అక్తర్ కార్యాలయంలో జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ తరుపున వినతిపత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల మేరకు వర్గీకరణ చేసి ఎస్సీ జాబితాలో ఉన్న59 కులాలతో పాటు వారికి జనాభా దామాషా ప్రకారం ఎవరికెంతో వారికి అంత వాటా ఇచ్చి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ గత 30 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో ఉన్నదన్నారు . ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన పేద కులాల ప్రజల స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.రాజ్యాంగం ద్వారా అందాల్సిన ఫలాలు 59 కులాలకు సక్రమంగా అందడం లేదని 30 ఏళ్లుగా పోరాటం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులాల ప్రజలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం పోరాటాలు చేస్తున్నారని తెలిపారు.స్వాతంత్రం కన్నా ముందే నిజాం కాలంలో భాగ్యరెడ్డి వర్మ నాయకత్వంలో దళితుల అభ్యున్నతి కోసం జరిగిన కృషిలో కూడా ఎస్సీ జాబితాలో ఉన్న మాదిగ, ఉపకులాల ప్రజలకు అన్యాయమే జరిగిందని చెప్పారు.సుప్రీంకోర్టు ఇచ్చిన డైరెక్షన్ ఆధారంగానే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విచక్షణాధికారంతో 2011 జనాభా లెక్కల ఆధారంగానే కాకుండా2014,2024 లో తీసిన జనాభా లెక్కల ఆధారంగా కోటాను పెంచి జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణక చేసి న్యాయం చేయాలన్నారు.అయన వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్ మాదిగ,

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి భూమి పూజ



రాయపర్తి/డిసెంబర్0 13(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న భారత రాష్ట్ర సమితి మండల పార్టీ కార్యాలయానికి గురువు శుక్రవారం టిఆర్ఎస్ జిల్లా నాయకులు జిల్లా సుధీర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,పోగులకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ చేపట్టాలి

## - రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను అత్యంత పారదర్శకంగా చేపట్టి, ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన ఇందిరమ్మ నోడల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, జూమ్ మీటింగ్ ద్వారా ఎం ఎల్ ఏ కేఆర్ నాగరాజు లతో కలిసి మంత్రి కొండ సురేఖ వర్చువల్ గా హైద్రాబాద్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో, రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి, ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. పేదవాడికి ఆకలి తీర్చడం ఎంత ముఖ్యమో, తలదాచుకోవడానికి నీడ అంతకన్నా ముఖ్యమని భావించి, లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా, పారదర్శంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక ఆప్ ను రూపొందించాలి. డిసెంబర్ 5వ, తేదీన శ్రీకారం చుట్టడం జరిగిందని, పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు వీలుగా ప్రతి గ్రామం వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. లబ్ధిదారుల ఇల్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించి నాలుగు దశలుగా వారికి ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందన్నారు. ఈ పథకం కింద నిర్మించే ఇల్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో, వంటగది టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉండేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. వచ్చే నాలుగు సంవత్సరాలు దశలవారీగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్ళను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న మహిళల వివరాలను సర్వేయర్లు నిష్పక్షపాతంగా అర్హుల వివరాలను ఇందిరమ్మ అప్ లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి శాయంపేటకు చెందిన

ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన శివ అనే వ్యక్తితో వర్చువల్ గా ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ తీరును అడిగి తెలుసుకున్నారు. కమిటీ నిస్వార్థంగా పనిచేసే అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు.



### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

జరిగిన సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలో గత జనవరి మాసంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో 2 లక్షల 33 వేల 332 మంది మహిళలు ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం జిల్లాలో గ్రామపంచాయతీ, మున్సిపల్, స్థాయిలలో మొత్తం 393 ఇందిరమ్మ కమిటీలను, కమిటీలో ఏడుగురు సభ్యులను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని 11 మండలాల్లో 325, వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12, నర్సంపేట మున్సిపల్ పరిధిలో 24, జిడబ్ల్యుఎంసి వరంగల్ జిల్లా పరిధిలోని డివిజన్లో 32 కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న, ఫుడ్ సెక్యూరిటీ కార్డు గల, సొంత ఇంటి స్థలం ఉన్నవారికి, ఇల్లు లేని వారికి, గుడిసె, ఎ సి టైల్ రూఫ్ కచ్చా ఇల్లు గల వారికి, అద్దెకు వారికి, ఒంటరి మహిళ, భర్త చనిపోయిన మహిళలకు ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 16 నుండి 31 లోగా సర్వే పూర్తి చేసేలా చర్యలు పటిష్ట చేపట్టడం జరిగిందని, ప్రతి సర్వేయర్ రోజుకు 25 చొప్పున 15 రోజుల్లో 500 గృహాలను సర్వే చేసేలా మొత్తం 619 సర్వేయర్లను నియమించడం జరిగిందన్నారు. సర్వే చేసే గ్రామంలో కనీసం మూడుసార్లు టామ్ టామ్ చేయిస్తున్నామని, యాప్ లో ఖచ్చితత్వంతో కూడిన వివారాలు నమోదు జరిగేలా ఎంపీడీవో, ఎంపీవో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారన్నారు.

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 16వ, తేదీ నుండి 31 వరకు నిర్వహించే ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. వరంగల్ మహా నగరక పాలక సంస్థలోని 66 డివిజన్లలో వార్డ్ ఆఫీసర్లకు యాప్ లో వివరాల నమోదుపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కచ్చితంగా సమాచారం సేకరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నీడలేని వారికి నీడ కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఒకవైపు లబ్ధిదారుల ఎంపిక, మరోవైపు ఇళ్ళ నిర్మాణం ఏకకాలంలో కొనసాగించేలా అవసరమైన కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిష్పక్షపాతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా న్యాయం చేసేలా సంపూర్ణంగా సహకరిస్తామన్నారు.

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన వారందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరమైన ఇబ్బందులలో ఉన్నప్పటికి, ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుటకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను నేరవేర్చడమే ప్రజా ప్రభుత్వం ప్రాథమిక ధ్యేయమని చెప్పారు.

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

గూడు లేని వారికి నీడ కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. తన నియోజకవర్గంలో అర్హులైన అత్యంత పేదవారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా అధికారులకు ప్రజా ప్రతినిధులకు పూర్తిగా సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిత, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు ఎంపీవోలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు



రాయపర్తి/డిసెంబర్0 13(జర్నలిస్ట్ వార్త):
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో 700 సంవత్సరాల చరిత్ర కలిగిన కాకతీయుల కాలంనాటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పురాతన శివాలయం ఉంది. పంట పొలాల్లో గుప్తనిధుల కోసం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి తవ్వకాలు జరిపి పూజలు చేశారు. పసుపు, కుంకుమ గుమ్మడికాయ, కొబ్బరికాయ నిమ్మకాయలతో పూజలు చేసి గుప్తనిధుల కోసం సుమారు 8 అడుగుల లోతున గొయ్యి తీసి పూజలు చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గోయ్యిలో అంచేలంచెలాగా గుంత తీసి గుంత నుండి గుప్తనిధులు వెలికి తీసుకున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. సంఘటన స్థలంలో గోయి పక్కనే పాత కుండా సంబంధించిన పెంకులు ఉండడంతో కుండలో గుప్త నిధులు దొరికినట్లు గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు. గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకునీ చూస్తున్నారు. గుప్తనిధుల కోసం ఆ ప్రాంతంలో రెండు మూడు చోట్ల తోవ్వకాలు జరిపినట్లు అన్నవాళ్ళు కనిపిస్తున్నాయి 8 ఫీట్ల మేర తొవ్విన గోవిలో పెద్దపెద్ద బండరాళ్లు సైతం పగలగొట్టిల కోసం తవ్వకాలు జరిపారు. ఈతవకాలలో అడుగుభాగం లో గుప్తనిదులు దాచిన కుండా అవశేషాలు దానికి సంబంధించిన మూత ఉండడంతో నిధులు దొరికినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పురాతన ఆలయాలు ఉండడంతో చుట్టుపక్క ప్రాంతాలలో గుప్త నిధులు ఉంటాయని దీని సమాచారంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం అర్ధరాత్రి తవ్వకాలు జరిపి గుప్తనిధులను స్వాహా చేశారని పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గుప్తనిధుల కోసం పూజలు చేయడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పరకాల నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చెద్దాం

## - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త): సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫాం, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో మహిళలకు శిక్షణ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి.ప్రావీణ్యతో కలిసి 2 జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రివూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిపించుటకు సమిష్టిగా 2 జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారుల కృషి ఎంతో అవసరమని అన్నారు.

జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెక్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, అదేవిధంగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ, ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయవలసినదిగా ఎమ్మెల్యే కలెక్టర్లను కోరారు. ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించుటకు, మహిళా సాధికారత



సాదించుటలో భాగంగా డైరీ ఫామ్ ఏర్పాటుకు దిశ నిర్దేశం చేయవలసిందిగా కలెక్టర్లను కోరారు. పరకాల నియోజక వర్గ అభివృద్ధికి మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించుటకు తహశీల్దార్లను పురమాయించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాల ఉత్పత్తి ఎంతైనా అవసరమని, ప్రజలకు నాణ్యమైన పాలు అందించుటకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు డైరీ ఫాం అవసరముందని, అందుకు కావలసిన ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్లను కోరారు. ఉకల్, సంగెం, కాపుల కనపర్తి సొసైటి సభ్యులతో ములుకనూర్ డైరీని సందర్శించడమైందని, అందులో దాదాపు 20 వేల మంది మహిళలు విజయవంతంగా డెయిరీ ఫాంను నడిపిస్తున్నారని,

తద్వారా రోజుకు దాదాపు 60 నుండి 70 వేల పాలు ఉత్పత్తి చేసి, హైద్రాబాదు తరహాలో వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయగలుగుతున్నారు. అదే తరహాలో నియోజకవర్గం అభివృద్ధికి జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని అన్నారు.

### వరంగల్, హనుమకొండ కలెక్టర్లు మాట్లాడుతూ

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జనవరి 7న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుటకు గానూ చైతన్యం, ఉత్సాహవంతులైన మహిళలను ఎంపిక చేయుటకు పరకాల నియోజకవర్గంలోని మండలాల వారిగా 500 మందిని ఎంపిక చేసి, నివేదికలను త్వరగా సమర్పించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య మాట్లాడుతూ మండలాల వారిగా డైరీ అభివృద్ధికి ఇంట్లో ఉపాధి అవకాశాలు పెంపొడించుటకు జిల్లాలో పాడి గేదల నివేదికలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, వరంగల్, హనుమకొండ డిఆర్డిఓ పిడి లు కౌసల్యాదేవి, యం శ్రీనివాస్, ఎల్ డి ఎం రాజు, శ్రీనివాసులు, టిజిఐఐసి జోనల్ మేనేజర్ స్వామి, రెండు జిల్లాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వంచనగిరిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

## - క్షేత్రస్థాయిలో చేపల చెరువు తనిఖీ



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త):** గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలో శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా చేపల చెరువు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రికల్చర్ కి ప్రత్యామ్నాయంగా ఆక్వా కల్చర్ ని పెంపొందించేందుకు చిన్న రైతులకు ఆర్థిక ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వంచే పీఎంఎంఎస్ వై పధకం క్రింద చెరువులు తవ్వడానికి జిల్లా స్థాయి కమిటీ వారు పర్మీషన్ ఇవ్వడం ద్వారా ఫ్రెష్ వాటర్ ఆక్వా కల్చర్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా జిల్లాస్థాయి కమిటీ అధికారులతో పాటు చెరువులు తవ్వుటకు క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించారు. వారి వెంట గీసుకొండ తహశీల్దార్ రియజుద్దీన్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# పజావాణికి మొత్తం 441 దరఖాస్తులు

## అర్జీలు స్వీకరించిన ప్రత్యేకాధికారి దివ్య




హైదరాబాద్:డిసెంబర్ 13,(జర్నలిస్ట్ వార్త): మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 441 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 110, మైనార్టీ సంక్షేమ శాఖ సంబంధించి 76, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 71, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, హోం శాఖ కు సంబంధించి 23, ఇతర శాఖలకు సంబంధించి 104 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# కోతులు బెడద నుండి ప్రజలను కాపాడండి

## -వినతి పత్రం అందజేసిన, నాగేశ్వరావు



**తల్లాడ/డిసెంబర్ 013(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ లో కోతులు బెడద నుండి ప్రజలను కాపాడాలని నాగేశ్వరావు అన్నారు.తల్లాడ పట్టణంలోని అను వీధులలో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని శుక్రవారం గ్రామసభలో భారతీయ జనతా పార్టీ నాయకులు, వాడవల్లి నాగేశ్వర్ రావు, వినతిపత్రం అందజేశారు. ఇప్పటికీ గ్రామంలో అనేక చిన్నారులను, వృద్ధులను కోతులు గాయపరిచాయి అన్నారు. గృహాలలోకి చొరబడి ఆహార పదార్థాలను, పప్పు దినుసులని, విలువైన వస్తువులను కోతులు నష్ట పరుస్తున్నాయని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. తక్షణం అధికారులు స్పందించి కోతులను పట్టుకొని అడవుల్లోకి పంపించాలని ఆయన కోరారు. ఈ వినతి పత్రంలో గ్రామానికి చెందిన అనేకమంది మహిళలు సంతకాలు చేసి ఫిర్యాదును బలపరిచారు.





# నేను ఎక్కడికెళ్లినా శాఖాహారినే..

## జపాన్‌లో షూట్ టైంలో ఏం జరిగిందో చెప్పిన సాయిపల్లవి

ప్రేమమ్, ఫిదా సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది కోలీవుడ్ భామ సాయిపల్లవి తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ భామ శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీలో కూడా ఎంట్రీ ఇచ్చింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సాయిపల్లవి ఓ సినిమా షూటింగ్ సందర్భంగా జపాన్‌లో తనకెదురైన ఓ సంఘటనను అందరితో షేర్ చేసుకుంది. చిట్‌చాట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. జపాన్‌లో ఒక నెలపాటు షూటింగ్ చేశా. అక్కడ శాఖాహారం దొరకలేదు. శాఖాహారంలో కూడా చికెన్ బ్రాత్ వాటర్‌తో వండారా..? అయితే నేను తినను ఫర్వాలేదన్నా.. ఎందుకంటే ఒక జంతువు చంపి తినడంలో వచ్చే ఆరోగ్యం నాకొద్దనిపిస్తుంది. అందుకే నేనెప్పటికీ శాఖాహారినే. నేనెక్కడికెళ్లినా శాఖాహారినే. ఓ జీవి చనిపోతే నేను తట్టుకోలేనంది.

ఇంకో వ్యక్తిని హర్ట్ చేయడం.. పబ్లిక్‌గా ఇబ్బంది పెట్టానంటే నాకు నేను వెళ్లి ఏం అనుకోకండి అని చెప్తా. నాకు ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. నా ఎమోషన్స్ విషయంలో ఎప్పుడూ కాంప్రమైజ్ అవ్వను. రోజూ మెడిటేషన్ చేయకపోతే కొంచెం అన్‌బ్యాలెన్స్ (అసమతుల్యం)గా ఉన్నట్టు అనిపిస్తుందంటూ చెప్పుకొచ్చింది. ఇటీవలే అమరన్‌తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న సాయిపల్లవి ప్రస్తుతం నాగచైతన్యతో తండేల్ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ 2025 ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# గండ్రగొడ్డళ్లతో డాకు మహారాజ్.. బాలకృష్ణ టీం ఫస్ట్ సింగిల్ టైం ఫిక్స్

నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 గా వస్తోన్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పటికే మేకర్స్ యూఎస్‌ఏలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న సాయంత్రం 6 గంటల నుంచి ఈవెంట్ జరుగనుంది. కాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను రేపు ఉదయం 10:08 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. హై ఎనర్జిటిక్ మీ ముందుకు రాబోతుందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. బాలకృష్ణ గండ్రగొడ్డుళ్లు పట్టుకొని సమరంలో ఉన్న స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




# సినిమా చేద్దామంటే వెట్రిమారన్ ఏమన్నాడో చెప్పిన జయం రవి..!

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో కథను నమ్మి సినిమా చేసే అతికొద్ది మంది దర్శకుల్లో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ ఈ స్టార్ దర్శకుడు తెరకెక్కించిన విడుదల పార్టు-2 డిసెంబర్ 20న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే ఈ టాలెంటెడ్ దర్శకుడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ జయం రవి వెట్రిమారన్, జయం రవి కాంబోలో సినిమా ఉండబోతుందన్న వార్త ఒకటి ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ ఇంటర్వ్యూలో వెట్రిమారన్ సినిమా గురించి చెప్పుకొచ్చాడు జయం రవి. నేను వెట్రిమారన్‌ను కలిసి ఓ సినిమా చేద్దామని అడిగాను. తాను చాలా ప్రాజెక్టులు చేయాల్సి ఉందని చెప్పాడు. ఈ సినిమాలన్నీ పూర్తి చేసిన తర్వాత కొత్త ప్రాజెక్ట్ చేద్దామన్నాడు. ఇప్పుడిక నేను వెట్రిమారన్ స్టోరీ వినబోతున్నానంటూ చెప్పాడు జయం రవి. ఈ చిత్రానికి వెట్రిమారన్ కథనందిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్ గౌతమ్ వాసుదేవన్ దర్శకత్వం వహించే అవకాశాలున్నాయని ఇన్‌సైడ్ టాక్. దీనిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మరి వెట్రిమారన్ జయం రవి కోసం ఎలాంటి కథ రెడీ చేశాడన్నది మాత్రం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.




# పవన్ ఓజీలో జపనీస్, థాయ్ నటులు

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా.. థాయ్‌లాండ్, బ్యాంకాక్‌లో షూటింగ్ లొకేషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ ఆసక్తిక వార్తను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ వారితో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇంతకీ ఈ క్రేజీ యాక్టర్లు ఓజీలో ఎలాంటి పాత్రల్లో కనిపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడీ వార్తతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోతుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుంది. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. మేకర్స్ చాలా కాలం క్రితం లాంచ్ చేసిన ఓజీ .. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.



# ఓటీటీలోకి సత్యదేవ్ 'జీబ్రా'

'జీబ్రా' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన యువ నటుడు సత్యదేవ్ చాలా రోజులకు ఒక మంచి హిట్‌ను అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించగా.. ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మించారు. నవంబర్ 22న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే థియేటర్ ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ సినిమా త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను పంచుకుంది.